www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 15 జూన్ 2025

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



## మలేరియా నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి - ఐ.పోలవరం

జి.వేమవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఎదుర్లంక సబ్ సెంటర్ వద్ద ప్రపంచ మలేరియా మాసోత్సవాల్లో భాగంగా మలేరియా నిర్మూలనపై అవగాహనా ర్యాలీ శనివారం నిర్వహించారు. వైద్యాధికారి ఇందిర శ్రీ మాట్లాడుతూ మనతో పాటు ప్రజా ప్రతినిధులు, ప్రజలను భాగస్వాములు చేస్తే మలేరియాను అంతం చేయ వచ్చున్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి.యమునా, హెల్త్ అసిస్టెంట్ కె.వెంకట రమణ, ఎఎన్ఎం ఉష, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎదుర్లంక లో ర్యాలీ లో పాల్గొన్న వైద్య సిబ్బంది

# సాగుకు సన్నద్ధం

- పెట్టుబడి కోసం రైతుల తిప్పలు
- పేరుకుపోయిన రబీ ధాన్యం బకాయిలు
- కౌలు చేసేందుకు ఆసక్తి చూపని కౌలు రైతులు

ప్రజాశక్తి - రాజోలు, రామచంద్రపురం

అనేక ఒడిదుడుకులను తట్టుకుంటూ సాగు చేస్తున్న రైతన్నలకు నిత్యం కష్టాలు తప్పడం లేదు. రబీ సీజన్‌లో ధాన్యం అమ్మి నెలలు గడుస్తున్న డబ్బులు మాత్రం చేతికందడం లేదు. సాగు కోసం చేసిన అప్పులకు వడ్డీ భారం ఒకవైపు, ఖరీఫ్ సీజన్ సాగు కోసం మళ్లీ అప్పుల కోసం రుణదాతలను ఆశ్రయిస్తున్నారు. ఎక్కడ ఎంత చెల్లించాలంటే. కోనసీమ జిల్లాలో 46,943 మంది రైతుల నుంచి రూ.613.08 కోట్ల విలువైన 2,68,505 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించారు. రైతులకు రూ.364.43 కోట్లు చెల్లించగా ఇంకా రూ.248.65 కోట్ల వరకు ఇవ్వాల్సి ఉంది. జిల్లాలో ఏర్పాటుచేసిన 334 కొనుగోలు కేంద్రాల ద్వారా కేవలం రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు మాత్రమే ప్రభుత్వం తొలుత అనుమతిచ్చింది. దీంతో ఆయా కేంద్రాల టార్గెట్లను జిల్లా యంత్రాంగం కుదించింది. సాధారణ రకం బస్తా (75 కేజీలు) మద్దతుధర రూ.1,720 ఉండగా వారు రూ.1,400, రూ.1,500 కొనుగోలు చేశారు. బొండాలు రకం (ఎంటియు-2636, ఒడిశా, టాటా బొండాలు) ఇటు ప్రభుత్వ కేంద్రాల్లోనూ.. అటు మిల్లర్లు కొనుగోలు చేయలేదు. ఇతర రకాలైన వలన కొనుగోలు కేంద్రాల ద్వారా నామమాత్రంగానే అధికారులు ధాన్యాన్ని సేకరించారు. తేమ శాతం, నాణ్యత, వాతావరణ ప్రతికూలతలు చూపి దళారులకు తక్కువ ధరకే ధాన్యాన్ని అమ్ముకోవాల్సి వచ్చింది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 5.50 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ సాగుకు రైతులు సమాయత్తమవుతున్నారు.

**బకాయిలు.. రూ.248.65 కోట్లు**

ధాన్యం అమ్మిన సొమ్మును 48 గంటల్లోనే జమ చేయాలని మొదట్లో నిర్ణయించారు. ఆ తర్వాత మూడు వారాలకు గడువు పెంచారు. అయినా నిబంధనల మేరకు డబ్బులు చెల్లింపులో నిర్లక్ష్యం చోటుచేసుకుంటుంది. గత నెల 1 నుంచి కొన్ని కారణాల రీత్యా చెల్లింపులు నిలిపివేస్తున్న సమాచారం. ఎన్నికల హడావుడిని సాకుగా చూపి రైతులకు ఇవ్వాల్సిన బకాయిల విషయంలో అధికారులు నిర్లక్ష్యం చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోనసీమ జిల్లాలో 46,943 మంది రైతుల నుంచి రూ.613.08 కోట్ల విలువైన 2,68,505 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించారు. రైతులకు రూ.364.43 కోట్లు చెల్లించగా ఇంకా రూ. 248.65 కోట్ల వరకు ఇవ్వాల్సి ఉంది.

**కౌలుకు తీసుకునే వారేరీ?**

ఎకరా భూమిలో వరి సాగు ఖర్చు రూ.40 వేలకు పెరిగింది. కౌలు రైతులు ఎకరాకు కౌలు కింద ఎకరాకు 18 బస్తాలు భూ యజమానికి ఇస్తున్నారు. రెండు పంటలు బాగా పండే ప్రాంతాల్లో కౌలు కింద రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు చెల్లిస్తున్నారు. ఎరువులు, పురుగుమందుల ధరలు పెరిగాయి. కూలీల కొరతతో వరి నాట్లు, కోతలు, నూర్పిడి ఖర్చు నాలుగు రెట్లు పెరిగింది. గత ఖరీఫ్‌లో వరి దిగుబడులు దారుణంగా పడిపోయాయి. అధిక వర్షాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల ఎకరాకు 18 నుంచి 22 బస్తాలు దిగుబడి మాత్రమే వచ్చింది. రెండో పంటగా అపరాలు వేసినా జనవరిలో కురిసిన అధిక వర్షాల పంట దెబ్బతింది.రెండో పంటలో ఆశించిన విధంగా ఆదాయం రాలేదు. రైతులు ఎకరాకు రూ.10 వేల నుంచి రూ.15 వేలు నష్టపోయారు. కౌలు రైతులకు రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు నష్టం వచ్చింది. కౌలుదారులకు అప్పులే మిగలడంతో ఈఏడాది పొలాలు తీసుకునేందుకు వెనకడుగు వేస్తున్నారు.



రాజోలు మండలం శివకోడులో వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతు

**తక్షణమే బకాయిలను విడుదల చేయాలి**

ధాన్యం సొమ్ము లు నెలల తరబడి లేట్ అవ్వడం వల్ల పంట కోసం అని తీసుకున్న సొమ్ములకు అధిక వడ్డీ అవుతుందని రైతులు చేతిలో చిల్లిగవ్వ కూడా లేకుండా కుటుంబ పోషణ దుర్భరంగా ఉంది. దీనికి తోడు రుణ దాతల ఒత్తిళ్ల అవమానాలు ఎక్కువవ్వడంతో వాటిని భరించడం రైతులకు చాలా కష్టంగా ఉంది. ప్రభుత్వం ధాన్యం సొమ్ములను తక్షణమే తమ బ్యాంక్ అకౌంట్లకు చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

**తొలకరి పనులు ప్రారంభం**

మృగశిర కార్తె ప్రవేశించిన నేపథ్యంలో వర్షాలు కురవడం ప్రారంభమయ్యాయి. ఎన్ని కష్టాలు నష్టాలు ఎదురైనా రైతులు సేద్యానికి సై అంటున్నారు. దీంతో తొలకరి పనులను ప్రారంభించారు. ఆకుమడులు సిద్ధం చేసేందుకు దమ్ములు ప్రారంభించారు. ఆదేవిధంగా సాంప్రదాయ పద్ధతుల ప్రకారం ఆకుమడులను సిద్ధం చేస్తున్నారు. తొలకరి పంటకు అనువైన రకాలను రైతులు ఆకుమడులు వేస్తున్నారు. సాధారణంగా తొలకరి కి పంట కాలం 150 రోజుల నుంచి 160 రోజుల వరకు ఉంటుంది. వర్షాలకు తట్టుకునే స్వర్ణ రకాన్ని రైతులు అధికంగా నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. దీంతోపాటుగా ఎంటియు 1318 రకం విత్తనాలను, అదేవిధంగా సిరి ఎంటియు 240 రకాల ను విత్తనాలు చల్లుతున్నారు. ప్రభుత్వం అందిస్తున్నట్లు వ్యవసాయ సహాయం అందలేదని దీంతో పెట్టుబడుల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. మరోవైపు దాళ్వా లో అమ్మిన ధాన్యం డబ్బులు ఇంకా అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అయోమయాన్ని గురవుతున్నారు.



రామచంద్రపురం మండలంలో వేగాయమ్మ పేటలో చల్లుతున్న విత్తనాలు

## వంతెనపై ఫోర్ వీలర్ల రాకపోకల నిలిపివేత

'ప్రజాశక్తి'లో 'శిథిలావస్థలో సూర్యారావుపేట వంతెన' కథనానికి స్పందన

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని సూర్యారావుపేట వంతెన పై ఫోర్ వీలర్ల రాకపోకలు పూర్తిగా నిలిపివేయాలని గత నెల 31న 'ప్రజాశక్తి' దినపత్రికలో "శిథిలావస్థలో సూర్యారావుపేట వంతెన" అనే కథనం ప్రచురితమైన సంగతి పాఠకులకు విదితమే. దీనిపై ఆర్అండ్‌బి అధికారులు, గ్రామ పంచాయతీ అధికారులు సత్వరమే స్పందించారు. ముందుగా ఆర్అండ్ బి ఎఇ వెంకటరమణ పరిశీలించి మరమ్మతులకు ఎస్టిమేట్లు వేసి ఉన్నతాధికారులకు నివేదించారు. అలాగే పంచాయతీ అధికారులు స్పందించి ఈ రహదారిపై భారీ వాహనాలు వెళితే ప్రమాదమని గుర్తించారు. ఈ మేరకు నాలుగు చక్రాల వాహనాలు వంతెనపై నిరోధానికి అవరోధాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా శనివారం వంతెనకు ఇరువైపులా సిమెంట్ కాంక్రీట్(సిసి)స్తంభాలను రోడ్డు మధ్యలో నిర్మించారు. అలాగే సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా ఈ ఏర్పాట్లతో బస్సులు, లారీలు వంటి భారీ వాహనాలు గ్రామంలోకి రావాలంటే తాతపూడి మీదుగా తిరిగి రావాల్సి ఉంటుందని, ఈ వంతెన సూర్యారావుపేట గ్రామస్తులకు ఎంతో ముఖ్యమైనదని వారు తెలిపారు. ప్రజా ప్రతినిధులు అధికారులు త్వరితగతిన స్పందించి వంతెనకు మరమ్మతులు చేయించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.



ఇరువైపులా నిర్మించిన సిసి స్తంభాలు

## 'అన్నదాత సుఖీభవ'కు ఇకెవైసి తప్పనిసరి

ప్రజాశక్తి - ఆలమూరు

అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులైన రైతులు తప్పనిసరిగా ఇకెవైసి చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిని ఎస్.లక్ష్మీ లావణ్య అన్నారు. శనివారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండలంలోని మొత్తం 6093 మంది సొంత భూమి కలిగిన రైతులు ఉన్నారని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా రైతులకు ఆర్థిక సాయం అందించే విధంగా అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తుందని వివరించారు. ఈ నెల 20వ తేదీ లోపు ప్రతి రైతు వారి పరిధిలో ఉన్న రైతు సేవ కేంద్రాలకు వ్యక్తిగత ఆధార్ తీసుకుని వెళ్లి అన్నదాత సుఖీభవ పోర్టల్ నందు ఇకెవైసి తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని ఆమె తెలిపారు. అలాగే మండలంలో అందుబాటులో లేని రైతులు ఎవరైనా ఉంటే రాష్ట్రంలో ఎక్కడైనా రైతు సేవా కేంద్రాలలో ఇకెవైసి ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని ఆమె వివరించారు.

## కిషోర్‌కు ఘన సత్కారం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

వైసిపి బూత్ కమిటీ జిల్లా అధ్యక్షునిగా నియమితులైన రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చీకట్ల కిషోర్‌ను ఎంపిపి దంగేటి వీర అచ్యుత జానకి రాంబాబు దంపతులు సత్కరించారు. ఉప్పలగుప్తం చీకట్లపాలెంలోని కిషోర్ స్వగృహంలో శనివారం ఆయనకు ఎంపిపి జానకిరాంబాబు దంపతులు దుశ్శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. పదవి ద్వారా వైసిపికి పూర్వవైభవాన్ని తీసుకువచ్చేందుకు కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో మునిపల్లి సర్పంచ్ యర్రంశెట్టి రామచంద్రరావు, వైసిపి మండల ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజ్, వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు అడబాల మాధవ, నాయకులు నల్లా నాయుడు, చప్పిడి దుర్గారావు, నల్లా ఆదినారాయణ, కోడి పట్టాభి, జొన్నాడ చిన్ని, నల్లా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



కిషోర్‌ను సత్కరిస్తున్న ఎంపిపి జానకి రాంబాబు దంపతులు

## అనారోగ్యంతో ఎస్ఎంసి చైర్మన్ శ్రీనివాసరావు మృతి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం



శ్రీనివాసరావు(ఫైల్)


గోవవరం జడ్‌పి ఉన్నత పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ములపర్తి శ్రీనివాసరావు(43) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. శ్రీనివాసరావుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. శ్రీనివాసరావు మృతికి ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు, మాజీ ఎంపీ ఎజెవి.బుచ్చిమహేశ్వరరావు, జడ్‌పిటిసి సభ్యులు గెడ్డం సంపదరావు, సర్పంచ్ కుంచే బుల్లియ్య, ఎంపిటిసి సభ్యుడు కొంకి ఏడుకొండలు, మాజీ సర్పంచ్ అయితాబత్తుల వెంకట కృష్ణారావు, ఎంఇఒలు కె.కిరణ్ బాబు, సత్తి సత్య కృష్ణ, హెచ్ఎంఎం. వరలక్ష్మి, గ్రామ పెద్దలు సంతాపం వ్యక్తం చేశారు. శ్రీనివాస రావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మృతుని కుటుంబానికి నాయకుల పరామర్శ

ప్రజాశక్తి - కొత్తపేట

అవిడి శివారు చప్పిడి వారి పాలెం గ్రామానికి చెందిన రెడ్డి చిన్ని ఇటీవల మరణించారు. పలువురు నాయకులు మృతుని కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు. మాజీ జడ్‌పిటిసి సభ్యుడు రామకృష్ణ మాట్లాడుతూ చిన్న వయసులో మతి చెందటం చాలా బాధాకరమని అన్నారు. అందరితోనూ కలిసి మెలిసి ఉండే చిన్ని మరణం కలచి వేసిందన్నారు. పరామర్శించిన వారిలో సర్పంచ్ రెడ్డి చంటి, మాజీ సర్పంచ్ రెడ్డి తాతాజీ, వనచర్ల భూషణం, రెడ్డి బ్రహ్మాజీ గుబ్బల మూర్తి, బొక్కా ప్రసాద్ తదితరులు పరామర్శించారు.

## కార్టూ'నిజం'




## రక్తదానంపై అవగాహన




అమలాపురంలో రక్తదానం నిర్వహిస్తున్న వాకర్స్ క్లబ్ సభ్యులు

ప్రజాశక్తి - యంత్రాంగం

ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా జిల్లా పలుచోట్ల రక్తదానంపై అవగాహనా ర్యాలీలు, రక్తదానశిబిరాలు శనివారం నిర్వహించారు.

**అమలాపురం:** వాకర్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో బోణం సత్యవర ప్రసాద్ అధ్యక్షతన యెండురి బ్లడ్ బ్యాంక్‌లో శనివారం రక్తదానం చేశారు. క్లబ్ ఉపాధ్యక్షులు గోటేటి గంగాధర్ 61వ సారి, వలవల శివరావు 40వ సారి, వైఎస్ఎన్.మూర్తి 25వ సారి, నమ్మిన వీరబాబు 16వ సారి రక్తదానం చేశారు. పుత్సా కామేశ్వరరావు కుడా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా గోల్డ్ మార్కెట్ భవనం నందు వీరిని సన్మానించారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ సఫ్ఫా నాగేశ్వరరావు జిల్లా సెక్రెటరీ పసుమర్తి గోపాలకృష్ణ, చింతలపూడి సత్తిబాబు, యెండురి నాగేశ్వరరావు, పట్నాల రమణ, నూకల సత్యనారాయణ, వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు. **కొత్తపేట:** ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఆధ్వర్యంలో జూన్ 14న ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా కొత్తపేట లో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. రక్తదానం అనేది సమాజ సేవ మాత్రమే అని ప్రాణాపాయ స్థితిలో రక్తదానం చేయడం ఒక మనిషి ప్రాణాన్ని కాపాడటమేనని ప్రతి ఒక్కరు రక్తదానం చేసి సమాజంలో తన వంతు బాధ్యతగా గుర్తించాలని ఇన్‌ఛార్జి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మోర్త వంశీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. **మామిడికుదురు:** మంచి మనస్సుతో ఏవేళైనా సరే వచ్చి రక్త దానం చేసి ప్రాణదాతలుగా నిలుస్తున్న రక్తదాతలను పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ అభినందించారు పాశర్లపూడి (కొండాలమ్మ చింత సెంటర్లో) రక్తదాన దినోత్సవం సందర్భంగా శనివారం బుద్ధాల నాగరత్నం మెమోరియల్ వాలంటీర్ బ్లడ్ సెంటర్, మానవసేవే మాధవసేవ ఫౌండేషన్ చైర్మన్ పి.సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఎంఎల్ఎ ప్రారంభించారు ఈ సందర్భంగా రక్తదానం చేసిన 32 మంది దాతలకు పండ్లు అందించారు ప్రతి ఒక్కరూ రక్తదానమును ప్రోత్సహించాలన్నారు ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ నామన రాంబాబు, శిరిగినీడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పాశర్లపూడిలో రక్తదాతలకు పండ్లు అందిస్తున్న ఎంఎల్ఎ గిడ్డి

## కల్వర్టు నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - మండపేట

చినద్వారపూడి వద్ద జరుగుచున్న కల్వర్టు నిర్మాణ పనులను శనివారం రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వర్టు పనులు ను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఇబ్బంది కలగకుండా నీరు ప్రవాహానికి అడ్డుపడిన మట్టిని వెంటనే తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చోడె పాపారావు, పాలచర్ల శిరీష్, శెట్టి రవి తదితరులు, పాల్గొన్నారు.



చిన్నద్వారపూడిలో పనులను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ వేగుళ్ల

**పలువురు కుటుంబ సభ్యులకు పరామర్శ**

మండపేట నియోజకవర్గంలో ఇటీవల మరణించిన పలువురు కుటుంబ సభ్యులను శనివారం రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు పరామర్శించారు. ఇటీవల మరణించిన మండపేట పట్టణం 12వ వార్డులో కోరా మాణిక్యాంబ, 21వ వార్డులో రెడ్డి వెంకట్రావు, 22వ వార్డులో వల్లూరి సుశీల కుటుంబ సభ్యులను, మండపేట మండలం, అర్తమూరు లో తాడి వెంకటరెడ్డి, కొవ్వూరి రాఘవ రెడ్డి, ఇప్పనపాడులో ఇళ్ళ విష్ణుమూర్తి కుటుంబ సభ్యులను, రాయవరం మండలం, మాచవరం లో మేడపాటి సత్యనారాయణరెడ్డి, మల్లేశ్వరపు అచ్చియమ్మ, మల్లిడి హరిగోపాలరెడ్డి కుటుంబ సభ్యులను, కపిలేశ్వరపురం మండలం, అచ్యుతాపురం గ్రామంలో పాలగుత్తి కృష్ణవేణి కుటుంబ సభ్యులను ఎంఎల్ఎ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ పరామర్శలలో ఎంఎల్ఎ వెంట జిల్లా గ్రంథాల సంస్థ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, మాజీ డిసిఎంఎస్ ఛైర్మన్ రెడ్డి ప్రసాద్, పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, పాలచర్ల కష్ణ బ్రహ్మాజి, చింతల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

జీతాల పెంపు దల కోసం 27 రోజులుగా కొనసాగుతున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పిడిఎఫ్ విద్యార్థి సంఘం కోరింది. పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం వద్ద న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్‌కు పిడిఎస్‌యు విద్యార్థి సంఘం తమ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధు, పిడిఎస్‌యు నాయకులు కె.సురేష్ తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 14వేల మంది మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం కార్మికులు గత 27 రోజులు నుండి సమ్మె చేస్తున్నారని. మున్సిపాలిటీ లో అత్యవసర విభాగం ఆయిన నీటి సరఫం , విధి దీపాల కార్మికులు కనీస వేతనం టెక్నికల్ కార్మికులకు రూ.15 వేల నుంచి రూ.29,200 పెంచాలని, నాన్ టెక్నికల్ కార్మికులకు రూ.24,500 పెంచాలని, 15 సంవత్సరాలు పైబడిన కార్మికులను పర్మినెంట్ చేయాలని, విధి నిర్వహణలో మరణించిన కార్మికునికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలని. సంక్షేమ పథకాలు అమలు చేయాలని, దీర్ఘకాలిక జబ్బులకు గురైన వారికి మెరుగైన కార్పొరేట్ వైద్యం అందించాలని, పెంచిన 10 గంటల పని దినాన్ని రద్దు చేయాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు 27 రోజులు నుంచి సమ్మె చేస్తున్న సమ్మె పరిష్కరించకపోవడం సిగ్గుచేటన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు జిఎస్.శ్రీనివాసరావు, వి.శ్రీనివాస్, జి.ప్రసాద్, బి.రాజు, ఎమ్.భాగ్యరాజు తదితరులు పాల్గొన్నారు.



సమ్మె చేస్తున్న కార్మికులతో విద్యార్థి సంఘం నాయకులు

## శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు సత్కారం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నగర పంచాయతీ శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ, బదిలీపై వెళ్తున్న జంపన సత్యనారాయణ రాజును శానిటరీ సిబ్బంది శనివారం ఘనంగా సత్కరించారు. ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయం నందు శనివారం నిమ్మకాయల వెంకటేష్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం జరిగింది. తొలుత నగర పంచాయతీ శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ,సాధారణ బదిలీల్లో భాగంగా భీమవరం మున్సిపాలిటీకి వెళ్తున్న సత్యనారాయణ రాజుకు పలువురు కార్మికులు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సచివాలయం శానిటరీ సెక్రటరి విజయ భాస్కర్ మాట్లాడుతూ నగర పంచాయతీ లో ఎక్కడ పారిశుధ్య సమస్య తలెత్తకుండా కార్మికులను సమన్వయం చేసుకుంటూ విధుల్లో అంకిత భావంతో పని చేసి అందరి మన్ననలు పొందడం సత్యనారాయణ రాజు పనితనానికి నిదర్శనమన్నారు. ఈకార్యక్రమంలో సచివాలయం సెక్రటరీలు రాజీవ్, నవీన్, ప్రదీప్ పారిశుధ్య కార్మికులు బుంగా కుమారస్వామి, కాకి రాంబాబు, దొంగ నాగ ప్రసాద్, రేవు వెంకటలక్ష్మి, పలివెల నాగలక్ష్మి, బొమ్మి నాగలక్ష్మి, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.




శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను సత్కరిస్తున్న సిబ్బంది తదితరులు

## వీరేశ్వరస్వామి ఆలయ ఎసిగా సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఐ.పోలవరం

మురమళ్ల గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న వీరేశ్వరస్వామి దేవస్థానం సాధారణ సహాయ కమిషనర్ వి.సత్యనారాయణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం పనిచేస్తున్న కార్యనిర్వహణ అధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ కాకినాడ జిల్లా సర్పవరం భావన్నారాయణ దేవస్థానానికి బదిలీ అయ్యారు. సత్యనారాయణకు తొలుత అర్చకులు, వేద పండితులు, పురోహితులు, సిబ్బంది ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం సిబ్బందిని పరిచయం చేసుకొన్నారు. ఆలయ అభివృద్ధికి సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని, యాత్రికులు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. మర్యాదపూర్వకంగా స్థానిక శాసన సభ్యులు దాట్ల సుబ్బారాజు ను కలుసుకున్నారు.




వి.సత్యనారాయణ

## 75 మందికి ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

గున్నేపల్లి అగ్రహారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ పెద్దిరెడ్డి రామచంద్రరావు అధ్యక్షతన అనాతవరం నాగసాయి ప్రైమరీ ఐ కేర్ ఆప్టికల్స్ వారిచే శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం లో సుమారు 75 మందికి ఉచిత కంటి పరీక్షలు, దంత పరీక్షలు చేశారు. ఉచితంగా డ్రాప్స్ బాటిల్స్ ఇచ్చారు. అలాగే చత్వారం, తలనొప్పి, దూర దృష్టిలోపం ఉన్నవారికి పరీక్షలు చేసి అతి తక్కువ ధరల్లోనే నాణ్యమైన కళ్ళజోళ్లు అందజేశారు. దానితోపాటుగా ఉచితంగా చుక్కల మందులు, చుక్కాలు ఉన్నవారికి ఉచిత కంటి ఆపరేషన్లు చేస్తారు. కార్యక్రమంలో పెద్దిరెడ్డి శ్రీరామ మూర్తి, శ్రీకాకుళపు సురేష్, పెద్దిరెడ్డి చిన వెంకటేశ్వరరావు, పెద్దిరెడ్డి సురేష్, కేత వెంకటరమణ, ఆశా వర్కర్లు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



కంటి పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

## భీమేశ్వరుని దర్శించుకున్న రైల్వే మెజిస్ట్రేట్

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామంలో శ్రీ భీమేశ్వర స్వామి వారిని విజయవాడ రైల్వే మెజిస్ట్రేట్ ఆర్‌వి.శర్మ కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన భీమేశ్వర స్వామివారి శివలింగాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాణిక్యమ్మ అమ్మవారి కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందచేసి తీర్థ ప్రసాదాములు అందజేశారు.

## మందేశ్వరస్వామికి రూ.2 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - కొత్తపేట

మందపల్లి గ్రామంలో మందేశ్వర స్వామి దేవస్థానం నందు శనివారం అత్యధిక సంఖ్యలో యాత్రికులు స్వామివారికి తైలాభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి తైలాభిషేకాలు ద్వారా రూ.1,65,420, అన్న ప్రసాదం విరాళాలుగా రూ.39,691 మొత్తం వెరసి రూ.2,05,111ఆదాయం వచ్చినట్లు ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధర రావు తెలిపారు.

## వాడపల్లికి పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి యాత్రికులు పోటెత్తారాఉ. శనివారం స్వామి వారి దర్శనానికి నాలుగు గంటల సమయం పట్టింది. ఉదయం వేకువ జాముని స్వామివారికి సుప్రభాత సేవ అనంతరం యాత్రికులకు దర్శనాలు అనుమతించారు. ఆలయ అధికారులు అంచనాకు మించి యాత్రికులు రావడంతో ఆలయ మాడవీధులు ఏడు ప్రదర్శనలు చేసే యాత్రికులతో కిక్కిరిసిపోయాయి. సుమారు 70 వేల పైబడి స్వామివారిని దర్శించుకున్నారు. యాత్రికులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ డిసి నల్లం సూర్య చక్రధర్ రావు ఏర్పాట్లు పూర్తిచేసి పర్యవేక్షించారు.

## బాల బాలాజీ స్వామి ఆలయ ఆదాయం రూ.4.88 లక్షలు

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి వారికి శనివారం వివిధ విభాగాల ద్వారా రూ 4,88,884 ఆదాయం సమకూరిందని ఆలయ ఇఒ సత్యనారాయణ తెలిపారు ఇందులో శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.1,11,232, నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.85,138 ఆదాయం వచ్చిందన్నారు. ఆరు వేల మంది యాత్రికులు స్వామివారిని దర్శనం చేసుకోగా 3,500 మంది యాత్రికులు అన్న ప్రసాదం స్వీకరించారన్నారు.

# సంక్షేమంలో కోత.. పన్నులతో వాత

**ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి**

ఏడాది పాలనలో సంక్షేమం కోత, పన్నుల పెంపుతో వాత పెట్టిన కూటమి పాలకులు తమది సుపరిపాలన అంటూ చేస్తున్న ప్రచార ఆర్భాటం వారి చిత్తశుద్ధికి దర్పణం పడుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చేసిన ప్రచారం మన్నంటింది. అయితే ఏడాది పాలనను సమీక్షించుకుంటే సామాన్యులకు ఒరిగిందేమీ లేదనేది సుస్పష్టం. ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్ సిక్స్ నేటికీ పూర్తి స్థాయిలో పట్టాలెక్కలేదు. తాజాగా విడుదల చేసిన అమ్మఒడిలోనూ షరతుల మెలిక లక్షలాది మంది లబ్ధిదారులను దూరం చేస్తోంది. విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్ ఊసే లేదు. దీంతో కాలేజీల యాజమాన్యాలు సర్టిఫికెట్లు జారీ నిలిపివేయటంతో పట్టభద్రుల పరిస్థితి అయోమయంగా మారింది. ఖరీఫ్ సాగు ప్రారంభమైనా నేటికీ సుఖీభవ రాకపోవటంతో పెట్టుబడి ఖర్చుల కోసం రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారు. తాజాగా ఆస్తి పన్నులు అసాధారణంగా పెంచుతూ విడుదల చేసిన జిఒ పట్టణవాసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. గత ప్రభుత్వం ఏడాదికి 10 శాతం పెంపును వ్యతిరేకిస్తూ విమర్శలు గుప్పించిన టిడిపి అధినేత తాజాగా 35 శాతం వరకూ పన్నులు పెంచుతూ జిఒను విడుదల చేయటం విస్మయానికి గురి చేస్తోంది. ఈ నేపథ్యంలో ఇంటి యజమానులు సైతం అద్దెల రూపంలో పన్నులు చెల్లించే దుస్థితి తలెత్తింది. అద్దెదారులపై పరోక్షంగా ఈ భారం పడనుండటంలో ఎటువంటి సందేహమూ లేదు. 'విద్యుత్ ఛార్జీలు పెంచబోము అవసరమైన మేరకు తగ్గిస్తామంటూ ఇచ్చిన హామీ విద్యుత్ వినియోగదారులను వెక్కిరిస్తోంది. ఇప్పటికే సర్‌ఛార్జీల బాదుడుకు రెండు సార్లు తెరలేపిన ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల బాంబును అంటించింది. ఇప్పటికే వాణిజ్యం సంస్థలకు ఛార్జీల మోత మోగుతోంది. తాజాగా గృహ వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసేందుకు సమాయత్తమవుతోంది. మొత్తంమీద మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా ప్రజల పరిస్థితిని దిగజార్చిన ప్రభుత్వం తొలి ఏడాది పేరుతో సంబరాలు చేయటం క్షేత్రస్థాయిలో ప్రజలతో పాటు, కూటమి కార్యకర్తలను కలవరానికి గురిచేస్తోంది.

**ఎట్టకేలకు తల్లికివందనం**

కూటమి ప్రభుత్వం ఎట్టకేలకు విడుదల చేసిన తల్లికి వందనం విమర్శలకు దారితీసింది. గత ప్రభుత్వం నాలుగేళ్లు అమ్మఒడి పేరుతో ఇదే పథకం అమలు చేసిన విషయం విధితమే. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ అమలు చేస్తామని చెప్పిన కూటమి నేతలు అధికారంలోకి వచ్చిన ఏడాది వరకూ ఈ పథకం ఊసెత్తలేదు. తాజాగా అమలు చేసినప్పటికీ నిబంధనలలో ఎటువంటి సడలింపూ చేయలేదు. ఇది చాలదన్నట్లుగా ఇంట్లో ఒక్కరికి ఫీజు రియంబర్స్‌మెంట్ వస్తే ఆ ఇంట్లో ఈ పథకం వర్తించకపోవటం, విద్యాహక్కు చట్టం క్రింద ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో చదువుతున్న పిల్లల తల్లుల ఖాతాకు బదులుగా విద్యా సంస్థ ఖాతాలో అమలు చేస్తామనటం తదితర నిబంధనలు ప్రభుత్వ చిత్తశుద్ధికి దర్పణం పడుతున్నాయి. క్షేత్రస్థాయిలో విద్యార్థుల నుంచి ఎటువంటి ధృవీకరణ పత్రాలు సేకరించకుండానే పాఠశాలల ప్రారంభం రోజునే తల్లికి వందనం అంటూ ప్రచారం చేసిన ప్రభుత్వం ఆచరణలో నాలుక కరుచుకోక తప్పలేదు. సాంకేతిక లోపాలు కారణం చెప్పి జులై 5 నాటికి పూర్తిగా జమ చేస్తామంటూ చెప్పడం విమర్శలకు దారి తీస్తోంది. ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధితో వ్యవహరించి అర్హులైన ప్రతి ఒక్కరికీ తల్లికి వందనం పథకం ఫలాలను అందించాలి. లేకపోతే పెద్ద ఎత్తున ప్రజా వ్యతిరేకత మూటగట్టుకోక తప్పదని స్పష్టమవుతోంది.

**ఖరీఫ్‌సాగుకు ఊతమేది**

ఖరీఫ్ సాగుకు సమాయత్తమవుతున్న రైతన్నలకు ప్రభుత్వ చేయూత కరువైంది. అన్నదాత సుఖీభవ పథకం నేటికీ ప్రకటనలు దాటి ఆచరణలో అమలుకు నోచుకోలేదు. రబీ పంట దిగుబడులు కొనుగోలులో నూ, కొనుగోలు చేసిన ధాన్యం నగదు చెల్లింపులలోనూ రైతులను ఇబ్బందులకు గురి చేసిన ప్రభుత్వం మరోవైపు బ్యాంకు రుణాల మంజూరులో నిబంధనల కొర్రి పెట్టింది. దీంతో ఈ ఏడాది ఖరీఫ్ సాగు పెట్టుబడి రైతులకు గోరుచుట్టుపై రోకలి పోటులా మారింది. దీంతో ప్రయివేట్ అప్పులకు పరుగులు తీయక తప్పటం లేదు. పరపతి ఉన్న రైతులకు మినహా మిగిలిన వారికి అప్పులు లభించే పరి స్థితి లేదు. కౌలు రైతుల పరిస్థితి ఇంకా దయనీయంగ మారి ంది. అధిక వడ్డీలకు తెచ్చి సాగుకు ఉపక్రమించక తప్పేలా లేదు. కాల్వలకు నీరు వదిలేయటంతో డెల్టా రైతులు ఇప్పటికే అక్కడక్కడా సాగును ప్రారంభించినా మెట్ట రైతులు ప్రభుత్వ సాయం




కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందిం చి త్వరిత గతిన రైతులకు పెట్టుబడి సయం అందించేందుకు చర్యలు చేపట్టి జిల్లాలోని రైతన్నకు సాగుకు ఊతం ఇవ్వాల్సి ఉంది.

**లక్ష్యాల యోగాంధ్ర**

పిల్లితో చెలగాటం ఎలుకకు ప్రాణసంకటం అన్న చందంగా క్షేత్రస్థాయి ఉద్యోగులపై యోగాంధ్ర లక్ష్యాల భారం పడింది. ప్రభుత్వ శాఖలలో సిబ్బంది కొరత నేపథ్యంలో ఇప్పటికే పని భారంతో అవస్థలు పడుతున్న ఉద్యోగులకు ప్రభుత్వం యోగాంధ్ర నిర్వహణ అప్పజెప్పింది. క్షేత్రస్థాయిలో నమోదుతో మొదలై గత మూడు వారాలుగా యోగా కార్యక్రమాలకు సామాన్యులను తరలించటం ఉద్యోగులకు కత్తిమీద సాములా మారింది. లక్ష్యానికి అనుగుణంగా ప్రజలను తరలించకపోతే ఎక్కడ ఉన్నతాధికారుల ఆగ్రహానికి గురవుతామోననే ఆందోళన వెంటాడుతోందది. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయి అధికారులు ప్రజలను బుజ్జగించే దశ దాటి బెదిరింపులకు సైతం పాల్పడక తప్పటం లేదు. ఈ కార్యక్రమాలకు రాకపోతే ప్రభుత్వ పథకాలు నిలిపివేస్తామంటూ క్షేత్రస్థాయి రెవెన్యూ సిబ్బంది హెచ్చరించటం విస్మయానికి గురి చేస్తోంది.

## నేరాలు ఘోరాలు

## విద్యుదాఘాతంతో లారీ మెకానిక్ మృతి

**ప్రజాశక్తి - రావులపాలెం**

విద్యుత్ షాక్ తగిలి లారీ మెకానిక్ మృతి చెందిన ఘటన రావులపాలెం మండలం రావులపాడులో శుక్రవారం రాత్రి జరిగింది. ఎస్ఐ ఎస్.రాము తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అంబాజీపేట మండలం కముజువారి లంక గ్రామానికి చెందిన వాసంశెట్టి పల్లంరాజు (50) రావులపాలెం మండలం రావులపాడులోని మురళీకృష్ణ ఆటో గ్యారేజ్ పేరుతో లారీ మెకానిక్ పనులు చేస్తుంటాడు. షెడ్డు వద్ద శుక్రవారం పల్లంరాజు టిప్పర్ లారీకి రిపేరు చేస్తుండగా లారీ డ్రైవర్ కోటేశ్వరరావు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా లారీ లిఫ్టు క్యాబిన్ పైకి లేపాడు. దీంతో లిఫ్టు పైన ఉన్న 11 కెవి విద్యుత్ తీగలు తగిలి విద్యుత్ షాక్‌తో మురళీకృష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు. మతుని భార్య వాసంశెట్టి పల్లాలమ్మ శనివారం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాము తెలిపారు.

## చెట్టు పైనుంచి పడి వ్యక్తి మృతి

**ప్రజాశక్తి - మామిడికుదురు**

నగరంలో తాడి వారి మెరకకు చెందిన తాడి అశోక్ కుమార్(35) శుక్రవారం కొబ్బరి చెట్టుపై నుంచి పడి తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని కుటుంబ సభ్యులు రాజోలు ప్రభుత్వ హాస్పటల్ కు తరలిస్తుండగా మృతి చెందాడు. మృతుని భార్య నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎ చైతన్య కుమార్ శనివారం తెలిపారు పెయింటర్ గా జీవనోపాధి పొందుతున్న మతుడు పిల్లలకు అనారోగ్యంగా ఉండడంతో బొండం కోసం చెట్టు ఎక్కి పడిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. అశోక్ కుమార్ మృతితో భార్య, 15 ఏళ్ల కుమార్తె స్వప్న, 13ఏళ్ల కుమారుడు సంతోష్ నిరాశ్రయులయ్యారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు

## 298 అడవి తాబేళ్లు స్వాధీనం

**ప్రజాశక్తి - గోకవరం**

స్థానిక మెయిన్ రోడ్డు పక్కన గల కాజ.రామ్‌కుమార్‌కు చెందిన స్థలంలో అనుమానాస్పదంగా ఉన్న 7 గోనె సంచులలో ఉన్న 298 సముద్రపు తాబేళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తాబేళ్లను అక్రమ రవాణా చేసే వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపారు. తాబేళ్ల సంరక్షణ నిమిత్తం అటవీ శాఖ అధికారులకు అందజేసినట్లు తెలిపారు. వన్య ప్రాణులను అక్రమ రవాణా చేసే వారిపై నిఘా పెట్టామని తెలిపారు.

## గంజాయి తరలిస్తున్న ముఠా అరెస్ట్

**ప్రజాశక్తి - కొవ్వూరు**

గంజాయిని తరలిస్తున్న ఏడుగురు సభ్యుల ముఠాను శనివారం రోడ్ కం రైలు వంతెన సమీపంలో అరెస్టు చేసినట్లు సిఐ పి.విశ్వం తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఆయన మీడియాకు వెల్లడించారు. వీరి నుంచి 26 కిలోల గంజాయిని, రెండు కత్తులు, రూ.1,130 నగదు, ఐదు సెల్‌ఫోన్లు, రెండు ఇనుప రాడ్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ తినమంత్ర మండలం మార్టేరు గ్రామానికి చెందిన పాకా వంశీ, తణుకు పట్టణానికి చెందిన ఇజ్జాడా పాపి నాయుడు, పెరవలి మండలం అజ్జరం గ్రామానికి చెందిన మర్రి శామ్యూల్, పాలంగి సుబ్బరాజు, కాండ్రేగుల గురుప్రసాద్, పెరవలికి చెందిన చిన్నమిల్లి శివకృష్ణ, సవరపు ప్రవీణ్‌ను అరెస్ట్ చేసినట్లు సిఐ తెలిపారు. ఈ ఏడుగురు సభ్యుల ముఠా శ్రీకాకుళం జిల్లా చిలకపాలెంలో బంగారు దుకాణం లూటీ చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు విచారణలో తేలింది అన్నారు. ముఠాను అరెస్టు చేయడంలో తాళ్లపూడి ఎస్ఐ రామకృష్ణ, కొవ్వూరు ఎస్ఐ టి.రామకృష్ణ పాల్గొన్నారు.



నిత్యన్నదానానికి విరాళం అంద చేస్తున్న దాతలు

## నిత్యాన్నదానానికి రూ.51,116 విరాళం

**ప్రజాశక్తి - రామచంద్రపురం**

ద్రాక్షారామం భీమేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదానానికి రాజమహేంద్రవరానికి చెందిన శ్రీపాద లక్ష్మీనరసింహమూర్తి శనివారం శ్రీపాద కామశాస్త్రి, సూర్యకాంతం జ్ఞాపకార్థం రూ.51,116 విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో చండీ హోమదారులు జుత్తుక చిన్నా, మేడవరపు శ్రీరామ్ శర్మ పాల్గొన్నారు.

## అందరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలి

**ప్రజాశక్తి -కరప**

గ్రామీణ ఉపాధి హామీ పనులు అందరికీ కల్పించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) కాకినాడ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శనివారం కరపలో ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్.రమణి ఉపాధి హామీ కార్మికులతో మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పోరాడి సాధించుకున్నట్టు గుర్తు చేశారు. పురుషులకు మాత్రమే పని ఉంటోందని, మహిళలకు పని లేదని చెప్పకపోవడం అన్యాయం అన్నారు. ఒంటరి మహిళలు కుటుంబాన్ని ఎలా గడుపుకోవాలని విమర్శించారు. కార్యక్రమంలో మహాలక్ష్మి దుర్గాదేవి పాల్గొన్నారు.

## బీచ్ రోడ్‌లో ట్రాఫిక్‌కు అంతరాయం

**ప్రజాశక్తి -యు.కొత్తపల్లి**

ఉప్పాడ కాకినాడ బీచ్ రోడ్‌లో పర్యాటకుల తాకిడి అధికంగా ఉండడంతో శనివారం సాయంత్రం ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. వేసవి సెలవులు ముగియడంతో తిరుగు ప్రయాణమయ్యే వాహనదారులు అధికం కావడం, పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉండడంతో వాహనాలను రోడ్డుకు ఇరువైపులా నిలుపుదల చేశార. దీంతో కిలోమీటర్ మేర నేమాం సమీపం వరకు వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్‌ను నియంత్రించాల్సిన పోలీసులు లేకపోవడంతో వాహనదారులు అసహనం వ్యక్తం చేశారు.




పుల్లేటికుర్రు లో పీవర్ సర్విలెన్స్ పై అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

## జ్వరాలపై ప్రజలకు అవగాహన

**ప్రజాశక్తి - అంబాజీపేట**

పుల్లేటికుర్రులో ముక్కామల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మలేరియా మాసోత్సవాలలో భాగంగా శనివారం ఇంటింటా సందర్శించి ఫీవర్ సర్విలెన్స్‌పై అవగాహన కల్పించారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎస్. రాజబాబు మాట్లాడుతూ డెంగీ, వైరస్ జ్వరాలు వ్యాప్తి చెందడానికి దోహదపడుతున్న వాడకంలో లేని రోళ్లు, కుండీలు, పాత టైర్లు, ప్లాస్టిక్ వ్యర్థాలలో నిల్వ ఉన్న నీటిని తొలగించడం ద్వారా వైరస్ జ్వరాలు అరికట్ట వచ్చున్నారు. సిహెచ్ఒ ఎం.రవికుమార్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగీ, అతిసార టైఫాయిడ్ వ్యాధులు, నీటి నిల్వలు కాలుష్యం వల్ల వ్యాప్తి చెందుతున్నాయన్నారు. పంచాయతీ వారి సహకారంతో నివారణ చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎల్ హెచ్ పి, ఎంపిహెచ్ఎ, ఏఎన్ఎం, ఆశా వర్కర్ లు పాల్గొన్నారు.

## వికలాంగులకు, వృద్ధులకు రేషన్ అందజేత

**ప్రజాశక్తి - ఆలమూరు**

మండల పరిధిలోని 18 గ్రామాల్లోని డీలర్లు అందరూ వికలాంగులకు, వృద్ధులకు ఇంటి వద్దే రేషన్ అందజేయాలని తహశీల్దార్ కెజె.ప్రకాష్ బాబు, ఎంఎస్ఒ పద్మ ఆదేశాల మేరకు రేషన్ డీలర్లు పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా శనివారం మండలంలోని జొన్నాడలో రేషన్ డీలర్లు వికలాంగులకు, వృద్ధులకు ఇంటి వద్దకు వెళ్లి రేషన్ అందజేశారు. ఈ సందర్భంగా డీలర్లు మాట్లాడుతూ వికలాంగులు, వృద్ధులు తొందరపడి రేషన్ షాపులకు రావద్దని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికీ వారి ఇంటి వద్దే రేషన్ అందజేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జొన్నాడ రేషన్ డీలర్లు వేలంగి వెంకట్రాజు, వీరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**ప్రజాశక్తి - ఆత్రేయపురం**

మహిళలు అన్ని రంగాలలో రాణించి సాధికారత దిశగా అడుగులు వేయాలని వేజ్ సంస్థ డైరెక్టర్ పోతుమూడి శేషారత్నం అన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ జెండర్ ఈక్విటీ మీద వేజ్ సంస్థ ఆతేయపురం, ర్యాలి, ఊబలంకలో పనిచేసే పంచాయతీల నుంచి ఎస్‌హెచ్‌జి గ్రూపు లీడర్ లకు, యానామీటార్స్‌కు అవగాహనా సదస్సు ఆతేయపురం మండల సమాఖ్య ఆఫీసులో శనివారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల హక్కులు గురించి మరియు మహిళా రిజర్వేషన్, లింగ వివక్ష గురించి తెలియజేశారు కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్ చోడబత్తి అంబేద్కర్, పారా కోఆర్డినేటర్ తరిట్ల రమేష్ గ్రూప్ లీడర్స్, ఎపి కో ఆర్డినేటర్ సంధ్యారాణి , దుర్గ , వి.శేషారత్నం విఒఎ శ్రీదేవి పాల్గొన్నారు.

## కాలువ గట్లపై ఆక్రమణలు తొలగించాలి

**ప్రజాశక్తి - ఆలమూరు**

వంట కాలువ గట్లను ఆక్రమించుకుని ఏవైనా ఏర్పాటు చేసుకుని ఉన్నట్లయితే స్వచ్ఛందంగా తొలగించుకుని సహకరించాలని నీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాసరావు చౌదరి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం మండలంలోని పెదపల్ల ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువ గట్లపై రాకపోకలు నియంత్రించేలా పలువురు గడ్డి మెట్లు, వివిధ రకాల చెట్లను పెంచుతూ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారన్నారు. ఇకనైనా ప్రతి ఒక్కరూ తమ పరిధిలో ఉన్న వాటిని వేగంగా స్పందించి తొలగించాలని కోరారు. మరి ముఖ్యంగా గ్రామాల పరిధిలో చెత్తంతా డ్రెయినేజీ వ్యవస్థ ద్వారా పంట కాలువలలోకి విడుదల చేస్తున్నారని ఇది ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. అలా ఎవరైనా చేస్తున్నట్లయితే వాటిని కాలువలోకి రాకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచించారు. దీనిపై రైతులందరూ సమిష్టిగా నిరోధించడానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చింతలూరు నీటి సంఘం పరిధిలోని పంట కాలువలోకి విజ్ఞప్తులను అతిక్రమించి పనులు చేస్తున్నట్లయితే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## రవికుమార్ కుటుంబానికి ఆర్థిక సాయం

**ప్రజాశక్తి - కపిలేశ్వరపురం**



సాయం అందిస్తున్న వైసిపి నాయకులు

వాకతిప్ప గ్రామంలో శనివారం వైసిపి నాయకులు రవికుమార్ కుటుంబానికి రూ. 25 వేల సాయం అందజేశారు. ఎంపిటిసి సభ్యుడు పలివెల మధు మాట్లాడుతూ వాకతిప్ప గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కార్యకర్త బొమ్మిితి రవికుమార్ అకాల మరణానికి చింతిస్తూ మృతిని కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ, ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి దుర్గారావు, వైస్ ఎంపిపి గుణ్ణం భాను ప్రసాద్, మండల వైసిపి నాయకులు మేడిశెట్టి దుర్గారావు, పుట్ట కృష్ణ బాబు, గూటం సత్యనారాయణ, ఎర్రం శెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దాతల సాయం కోసం ఎదురుచూపు

**ప్రజాశక్తి - ఆత్రేయపురం**

రోడ్డు ప్రమాదానికి గురై తలకు బలమైన గాయం అవ్వడంతో శాస్త్ర చికిత్స చేసిన అనంతరం కోమాలో ఉన్న ఒక వ్యక్తి ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్నారు. వివరాలు ప్రకారం.. మండలంలోని మెర్లపాలెం గ్రామానికి చెందిన రంకిరెడ్డి దుర్గా ప్రసాద్ ఇటీవల రావులపాలెం వెళ్తుండగా అంకాలమ్మ గుడికి సమీపంలో రోడ్డు ప్రమాదం జరగడంతో తలకి తీవ్రమైన గాయమై అపస్మారక స్థితికి చేరుకున్నాడు. ప్రస్తుతం రాజమహేంద్రవరం బొల్లినేని ఆసుపత్రిలో ఆపరేషన్ జరిగి వెంటిలేటర్ మీద ఉన్నాడు. అతను కోలుకోవడానికి చాలా ఖర్చు అవుతుంది. అతని తండ్రి ఒక సాధారణ కూలిగా పనిచేస్తూ కుటుం బాన్ని పోషించుకునే పరిస్థితి. ఈ రోడ్డు ప్రమాదంతో వారి కుటుంబం నిస్సహాయ స్థితిలో ఉంది. దాతలు ఆదుకోవాలని ఎదురుచూస్తున్నారు 7095074397 ఎవరైనా దాతలు సాయం చేసేవారు ఈ నెంబర్ కి ఫోన్ సంప్రదించవవచ్చు.



చెక్కులు పంపిణీ చేసిన ఎంఎల్ఎ సత్యానందరావు

## సిఎం సహాయనిధి చెక్కుల అందజేత

**ప్రజాశక్తి - రావులపాలెం**

స్థానిక టిడిపి క్యాంపు కార్యాలయం వద్ద శనివారం జరిగిన కార్యక్రమంలో 32 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.26,51,699 నిధులకు సంబంధించి చెక్కులను ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అనారోగ్య సమస్యలకు ఉన్నత వైద్యం అందించేందుకు అవసరమైన నిధుల మంజూరులో ముఖ్యమంత్రి చంద్రబాబు సత్వరం స్పందిస్తూ ఆర్థిక తోడ్పాటును అందిస్తున్నారని అన్నారు. చెక్కులు మంజూరు చేసిన సిఎం చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు మెగా రక్తదాన శిబిరం

**ప్రజాశక్తి - రామచంద్రపురం**

చేయూత సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ బిసి, ఒబిసి ఉద్యోగుల సంఘం సహకారంతో ఈ నెల 15 న ఆదివారం రామచంద్రపురంలోని బలుసు కళ్యాణమండపంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి సుభాష్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. అదేవిధంగా తల్లిదండ్రులు కోల్పోయిన చిన్నారుల చదువు నిమిత్తం దత్తత కార్యక్రమం, ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న 40 మంది చిన్నారులకు పౌష్టిక ఆహార కిట్స్ పంపిణీ చేస్తారన్నారు. రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన వారికి లక్ష రూపాయల ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ మంత్రి చేతుల మీదుగా అందజేస్తారన్నారు. మరిన్ని వివరాల కోసం- 86397 27476 నెంబర్ లో సంప్రదించాలన్నారు.

## పలుచోట్ల యోగా ట్రయల్ రన్

**ప్రజాశక్తి - యంత్రాంగం**

జిల్లాలో పలుచోట్ల యోగా ట్రయల్ మాక్ డ్రిల్ నిర్వహించారు. అధికారులు, సిబ్బంది పాల్గొని యోగాసనాలు వేశారు.

**అమలాపురం**: స్థానిక బాలయోగి స్టేడియం నందు యోగ మాస్టర్ ట్రైనీస్ ద్వారా యోగాంధ్ర ట్రయల్ మాక్ డ్రిల్ శనివారం నిర్వహించారు. కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, డిఆర్ఒ రాజకుమారి కలెక్టరేట్ పరిపాలన అధికారి కాశీ విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **రావులపాలెం:** మండల పరిధి పొడగట్లపల్లి లక్ష్మీపాలెంలో పంచాయతీ కార్యదర్శి టి.శుభాకర్ ఆధ్వర్యంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ కృష్ణ, కార్యక్రమంలో సచివాలయం కార్యదర్శి డి.కృష్ణమణి, ఎఎన్ఎం లు, ఎమ్ఎస్‌కెలు,సచివాలయం సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** కపిలేశ్వరపురం మండలంలోని మండల పరిషత్ కార్యాలయం, 19 గ్రామ పంచాయతీల వద్ద శనివారం ప్రజలచే యోగేంద్ర ట్రయల్ రన్ నిర్వహించారు. **ముమ్మిడివరం:** చెయ్యేరు గున్నేపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద యోగా ట్రయల్ కార్యక్రమంలో సర్పంచ్ గోలకోటి దొరబాబు తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** ఈనెల 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా హసన్‌బాద గ్రామంలో గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో శనివారం యోగాంధ్రపై ట్రైయల్ రన్ కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలో,సచివాలయం సిబ్బంది గ్రామస్థులచే యోగా చేయించగా, మెడిటేషన్ టీచర్ యర్రంశెట్టి మంగా రత్నం చే మెడిటేషన్ పై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామంలో పలుచోట్ల మొక్కలు నాటారు . కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కాశీ రాకేష్ కుమార్, సచివాలయ సిబ్బంది, పంచాయతీ, రెవిన్యూ సిబ్బ తదితరులు పాల్గొన్నారు. ఆత్రేమండలంలోని బొబ్బర్లంక గ్రామంలో శనివారం గ్రామ సర్పంచ్ సుబ్బలక్ష్మి, మండల ప్రత్యేక అధికారి ఎంవి.రామారావు, ఎంపిడిఒ బికెఎస్ఎస్.వెంకట రామన్ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం వద్ద యోగాంధ్ర ట్రయల్ రన్ నిర్వహించారు. అదే విధంగా అన్ని గ్రామ సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసిన వేదికలలో యోగాంధ్ర ట్రయల్ రన్ కార్యక్రమము మండల స్థాయి పర్యవేక్షణాధికారులతో నిర్వహించారు. కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది , పంచాయితీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది,పాల్గొన్నారు. **మండపేట:** యోగాతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. శనివారం మండపేట బాబు అండ్ బాబు కన్వర్షన్ ఆవరణలో మండపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో యోగాభ్యాసం ట్రయిల్‌రన్ నిర్వహించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, పట్టణ ప్రజలు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా,సచివాలయ సిబ్బంది,పాల్గొన్నారు.

## 16న కలెక్టర్ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం

**ప్రజాశక్తి - ఆత్రేయపురం**

యోగాంధ్ర జిల్లా స్థాయి కార్యక్రమములో భాగంగా వాడపల్లి లో 16న సోమవారం వెంకన్న కళ్యాణోత్సవ వేదిక వద్ద ఉదయం 6 గంటలకు ఫ్యామిలీ యోగా కార్యక్రమము కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ అధ్యక్షతనన యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ బికెఎస్ఎస్.వెంకట రామన్ శనివారం తెలిపారు.

## దోమల నివారణా మందు పిచికారీ

**ప్రజాశక్తి - గోకవరం**

ప్రభుత్వ వసతి గృహాల్లో దోమల నివారణకు ఐఆర్‌ఎస్‌ను పిచికారీ చేశారు. ఈ సందర్భగా గోకవరం, కొత్తపల్లి పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ తీరన్ మాట్లాడారు. గోకవరంలోని ఎస్‌టి. పోస్ట్ మెట్రిక్ బోయ్స్ హాస్టల్, ఎస్‌టి. బాలికల పోస్ట్ మెట్రిక్ హాస్టల్, వీరలంకపల్లిలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో దోమలు నివారణకు దోమలు మందు పిచికారి చేయడం జరిగిందన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్స్ వార్డెన్స్ సూర్యం, సాంభుడు, మంజులావేణి వాణి, వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్వేది ఆలయ ఎసిగా ప్రసాద్

**ప్రజాశక్తి - సఖినేటిపలి**

ప్రముఖ పుణ్యక్షేత్రం అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అసిస్టెంట్ కమిషనర్‌గా ఎంకెటిఎన్‌వి.ప్రసాద్ బాధ్యతలు శనివారం స్వీకరించారు. ఆలయ అధికారులు అర్చకులు స్వాగతం పలకగా, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన బాధ్యతలు తీసుకున్నారు. తదుపరి రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్‌ను మలికిపురం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

## మత్స్యసంపద సమృద్ధిగా లభించాలి

**ప్రజాశక్తి-కాకినాడ**

మత్స్య సంపద సమృద్ధిగా లభించి, మత్స్యకార కుటుంబాలు సుఖ సంతోషాలతో జీవించాలని కాకినాడ సిటీ ఎంఎల్ఎ వనమాడి వెంకటేశ్వర రావు ఆకాంక్షించారు. వేట విరామం అనంతరం మళ్లీ సముద్రంలో వేటకు బయలు దేరే సమయంలో కాకినాడ ఏటిమొగలో కాకినాడ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగమ్మ తల్లికి కుంభం సమర్పించి, ప్రజలందరికీ అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ కొండబాబు మాట్లాడుతూ ఏటా ఏప్రిల్ 15 నుండి జూన్ 15 వరకు మత్స్యకారులకు సముద్రంలో వేట నిషేధం అమలు ఉంటుందని, వేట విరామం సమయంలో మత్స్యకారులకు ప్రభుత్వం తరుపున రూ.20 వేల చొప్పున అందజేసి ఆదుకున్న ఘనత సిఎం చంద్రబాబుదేనన్నారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి ఏసుదాసు, సంగాని నాగేశ్వరరావు, బలసాడి రంగారావు, పినపోతు తాతారావు, మల్లాడి రాజు, పాలెపు ధర్మారావు, లంకే నూకరాజు, నాటి ధర్మారావు, చెక్కా లక్ష్మణరావు, వనమాడి కోయరాజు, పినపోతు శ్రీనివాస్, లంకాడి వీర్రాజు, కొంపెల్ల రాంబాబు, పొన్నాడ లోకేష్ వర్మ, పెమ్మాడి విశాఖ, చింతా పెర్రాజు, సంగాని ధర్మారావు పాల్గొన్నారు.